

# జానపద కళారూపం
# చెక్కభజన



**డా॥ చిగిచెర్ల కృష్ణారెడ్డి**

భజన అనేక రకాలు. జానపదుల భజనలు ప్రత్యేకం. భజన సంప్రదాయం అతి ప్రాచీనమైనది. హరిభజన, తాళభజన, సప్తతాళ భజన, పండరి భజన, చెక్క భజన మొదలైనవి.

భక్తుడు భగవంతుణ్ణి వేడుకోవటం భజన. రామాలయంలేని పల్లె అరుదు. జానపదులు వర్షాలురాని సమయంలో రామాలయంలో రామదాసు కీర్తనలు పాడుతూ భజన చేస్తారు. దీన్ని 'రాంభజన' అంటారు. ఈ వ్యాసంలో చెక్కభజనగూర్చి వివరించటం జరుగుతుంది. చెక్కలతో చేసే భజన చెక్కభజన. దీన్ని చిరతల భజన, పలకల భజన, చిరతల రామాయణం అని కూడా అంటారు. ఈ భజన ముఖ్యంగా శ్రీరామనవమి పర్వ దినాన తప్పనిసరిగా ప్రదర్శిస్తారు. దీన్ని శ్రీరామ లీలలు, శ్రీకృష్ణలీలలు, జడకోపులు అనే మూడు భాగాలుగా ప్రదర్శిస్తారు. ఈ చెక్కభజన బృందాలు రాయలసీమలోని కడపజిల్లాలో ఎక్కువ. బాగా ప్రచారంలో ఉంది. చిరతల రామాయణంపేరు తెలంగాణాలో ఎక్కువగా ఉంది.

ఈ భజనలో సుమారు 20 నుంచి30 వరకు కళాకారులుంటారు. హార్మోనియం, తప్పెట లేదా డోలు మధ్య సహకారం ఉంటుంది. దీంట్లో అడుగులుంటాయి. ఆది అడుగు పర్ణశాల, పద్మవ్యూహం, బేరి, పోటు, కత్తెర అడుగు, రెండు, మూడు మొ॥వి మొరటుగా వేసే అడుగు ఆది అడుగు. ఏ అడుగు మార్పు చేయాలన్నా ఆది అడుగు ప్రాణం. మొదటగా గణేశ్వర ప్రార్ధనతో మొదలు పెడతారు.

శరణు శారణు విఘ్నేశ్వర
గనపాతినీ పూజ గనముగ గడిపేము ॥శరను॥

వెంటనే కుప్పఅడుగులో "అంబ ప్రార్ధన" ఇలా పాడుతారు.

అంబ బ్రోవుమా శారదాంబ బ్రోవుమ తల్లి.....
భజన చేసె బాలులాను కరునజూడుమా తల్లి

తర్వాత రామాయణ సంబంధ గేయాలు లయానుగుణంగా తాళగతిలో అడుగులు వేస్తూ పాడుతారు. శ్రీరామ జననం మొదలుకొని పట్టాభిషేకం వరకు పాడతారు. ప్రతి జానపదకళారూపంలోను గణేశ్వర ప్రార్ధనతో మొదలుపెట్టి మంగళం పాటతో ముగిస్తారు. రామాయణంలో ఘట్టాలు వివరించటం జరుగుతుంది

'రామా' అంటే పాపాలను పోగొట్టటం అంటారు. 'రా' అంటే పాపాలను, 'మ' అంటే పోగొట్టాలిఅని అర్ధాన్ని జానపదులు చెబుతారు. అలాంటి రామాయణ సంబంధ గేయాలు ఈ విధంగా ఉన్నాయి. ఆది అడుగు, రెండు అడుగులో భజన సాగుతుంది.

ప్రాణనాథా నీవు నాకు వరములిచ్చెద....... రామలక్ష్మణ సీత అడవుల కెళ్ళటం. భరతుడు తల్లిని ఎలా తిడుతున్నాడో తెలిపేగాయా - ఆరి అడుగు రెండు కుప్ప అడుగులు.

యంతీద్రోహెనే కైకమ్మ నీవు యంత పాపివే తల్లీ యంత్రదోహివి, యంత పాపివి, యంత మూరుకురాలవమ్మ సూర్యవయశము పాడుచేసిన దుర్గతి దుర్మార్గురాల యంత తండ్రిని చంపి మా యన్నను అడవీకి పంపి తల్లీ అడవి కంపులు యేమి నేరము అతియలచ్మన రామచంద్రుని విశధంబుగ యెరుగంగ పటకుము మనసునదుకుంబు బాపుము వోసీ దుర్మార్గురాల యీ ద్రోహానికి వడిగట్టి నేరా తల్లి రాజ్యమిమ్మని కోరినాన రక్కసి నిన్నడిగి నానకల్లలాడెన నీదు నాలుక కరకరమని కోయించెద. తొలి జన్మమందు ననే చేసిన పాపమే మందు తల్లి దక్కుట తల్లుల యేల అయోధ్య యేలా విశధముగ యెరుగంగ పలుకుము. మనసున దుక్కంబు బాపుమా. ☆

**విజయలక్ష్మి స్టూడియో వీడియో**
విజయవాడరోడ్, రాధిక థియేటర్ ప్రక్కన, మచిలీపట్నం - 521 001. Ph: 21481

**వివాహాది శుభకార్యములకు వీడియో క్యాసెట్లను CD లోకి మార్చి ఇవ్వబడును**

మా ప్రత్యేకతలు
❖ వీడియో మిక్సింగ్ ❖ ఆడియో డబ్బింగ్
❖ కంప్యూటర్ టైటిల్స్ ❖ ఎడిటింగ్ యాడ్ మేకింగ్